# అభివృద్ధికి పట్టం కట్టండి



- సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగం
- బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజల పాలిటి వరప్రధాయని
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన విప్ రేగా

## సీఎం కేసీఆర్‌తోనే బంగారు భవిష్యత్



**శామ్, అక్టోబర్31(కెరటం ప్రతినిధి)**

అభివృద్ధికి పట్టం కట్టాలని, సీఎం కేసీఆర్‌తోనే బంగారు భవిష్యత్ ఉంటుందని, సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగమని, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజల పాలిటి వరప్రధాయని అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గోల్డ్ షాప్ లైన్ రామాలయం ఏరియా నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారుజ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజల పాలిటి వరమన్నారు. మరోసారి బిఆర్ఎస్ అధికారుల్లోకి వస్తే మ్యానిఫెస్టోలో పొందుపరచిన సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.3000 అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రైతుబంధు రూ.16 వేలకు పెంచనున్నారని గుర్తుచేశారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సాధ్యమన్నారు, కేవలం 10 ఏళ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సుపరిపాలన అందించే దేశంలోని తెలంగాణ నెంబర్ వన్‌గా నిలబడ్డారన్నారు. తెల్ల రేషన్ ద్వారా దొడ్డిబియానికి బదులు సన్న బియ్యం ప్రతి కుటుంబానికి రూ.5లక్షలు భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**ఆదర్శనగర్ ఏరియాలో 40 కుటుంబాలు చేరిక...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 40 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఏ జెండానే బిఆర్ఎస్ ఎజెండా అని, పేదల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పతరిపించే నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలు అందే విధంగా రూపకల్పన చేసి ఆచరణలో అమలు చేసిన ఏకైక రాష్ట్రాలు తెలంగాణ అన్నారు. రెండేళ్లు కరోనా మమ్మారి పీడించిన రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను నిలుపుదల చేయకుండా అమలు చేసిన ప్రభుత్వం మన తెలంగాణ ఒకటేనని వెల్లడించారు. కరోనా కాలంలో కనపడని కొందరు నాయకులు ఎన్నికలు వచ్చేసరికి అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.





# ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకుల హత్య రాజకీయాలు

- ప్రజా క్షేత్రంలో ఇటువంటి దాడులు సరికాదు
- దాడిని ప్రజాస్వామ్య వాదులంతా పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండన



**శామ్, అక్టోబర్31(కెరటం ప్రతినిధి)**

ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకుల హత్య రాజకీయాలు చేస్తోందని, ప్రజా క్షేత్రంలో ఇటువంటి దాడులు సరికాదని, దాడిని ప్రజాస్వామ్య వాదులంతా పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు హత్యాయత్నాన్ని చేయడాన్ని ఆయన ఖండించారు. ప్రజా క్షేత్రంలో ఇటువంటి దాడులు కరెక్ట్ కాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య విధంగా ఆయనను ఎదుర్కొనే సత్తా లేక ఈ విధమైన దాడులకు పాల్పడడం దారుణం అన్నారు. దాడిని ప్రజాస్వామ్య వాదులంతా పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు, శాంతియుతంగా ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నా ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రజలు చేతుల్లో గెలవడం చేతకాక కాంగ్రెస్ నాయకులు దొడ్డి దారుణ దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దాడులను అందరు తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ సకాలంలో తెలంగాణ ఇచ్చుంటే చాలా మంది ప్రాణాలు పోకుండా ఉండేవన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగింది అన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ ఉచితంగా 24 గంటలు కరెంటు ఇస్తున్నారు అన్నారు. అలాగే పెట్టుబడి సాయం అందజేస్తు రైతు బీమా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నట్లు ఆయన తెలిపారు.